# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 114 ప్రకాశం, శనివారం 24- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-











## మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీ నరసింశీహ మృతి



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**వివి పాలెం మండల మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీనరసింహం (80) శుక్రవారం మృతి చెందారు. ఆయన ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోకూరు గ్రామ సర్పంచ్ గా ప్రకాశం జిల్లా సెంట్రల్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా, ఎంపీపీగా పనిచేశారు. మాజీ మంత్రి మానుగుంట మహేందర్ రెడ్డికి ముఖ్య అనుచరులుగా వ్యవహరించారు. ఆయన నిస్వార్ధంగా ముక్కుసూటిగా, ప్రజాసేవయే పరమావధిగా రాజకీయాలు నడిపారు.కందుకూరు నియోజకవర్గ రాజకీయాలలో కాంగ్రెస్ ,వైసీపీ పార్టీలలో కీలక పాత్ర పోషించారు. చుండి మోడల్ స్కూలు,పోలినేనిపాలెం కస్తూరిబా పాఠశాల పోకూరు ,విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటులో ఆయన పాత్ర ప్రశంసనీయము. ఈయన పెద్ద కుమారుడు ఉన్నం వీరాస్వామి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు శరత్ వ్యాపార రంగంలోనూ స్థిరపడి ఉన్నారు. మృతి చెందిన వార్త తెలిసినవెంటనే . గ్రామంలో విషాద శాయలునినెలకొన్నాయి. మండలంలో ప్రజలు అయన సేవలను గుర్తు చేసుకుంటున్నారు.

## పొగాకు బ్యారెన్ దగ్ధం



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని అయ్యవారి పల్లి గ్రామంలో ఆవుల నరేష్ కు చెందిన ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో శుక్రవారం పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పొగాకు కర్ర జారి మొద్దు గొట్టం పడినవెంటనే మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో ఆస్తి నష్టం దాదాపు రూ. 5 లక్షల మేర జరిగిందని ప్రజలు తెలిపారు. స్థానికులు సమాచారాన్ని అగ్ని మాపక శాఖ కేంద్రకార్యాలయంకు తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానీకితీసుకెళ్లి మంటలను ఆర్పివేశారు.

## లక్ష్యాలను సాధించాలి !

### ఎంపీడీవో వై శంకర రావు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని కలవల్ల ,కొండ సముద్రం సచివాలయంలను ఎంపీడీవో వై.శంకర రావు శుక్లవారం తనిఖీ చేశారు. సచివాలయము పరిశీలన,ఇంటి పన్ను వసూలు, యు ఎఫ్ ఎస్ సర్వే, సిటిజన్ ఈ కె వై సి తదితర వాటిని గురించి సదరు సర్వే లను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు. ఇంటి పన్నుచాలా వెనుక బడి ఉందని పబ్లిక్ అందుబాటులో వున్న సమయంలో ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కోర్టు ఎపీపిగా వలేటి శ్రీధర్ నాయుడు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** , సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసికూటర్ (ఏ పి పి) గా వలేటి శ్రీధర్ నాయుడు ను నియమిస్తు ప్రభుత్వంవారు ఉత్తర్వులు జారీచేసింది. వలేటివారిపాలెం గ్రామానికి చెందిన శ్రీధర్ నాయుడు పదవ తరగతి వరకు వలేటివారిపాలెం స్కూలులో చదవగా ఇంటర్, డిగ్రీ కందుకూరు టీ ఆర్ ఆర్ గవర్న మెంట్ కళాశాలలో చదువుకున్నారు. లా డిగ్రీ నెల్లూరు వి. ఆర్ కాలేజిలో పూర్తి చేశారు. తనను ఏపీపీగా ఎంపికకు సహకరించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రిడాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి కందుకూరు, బంగోలు న్యాయవాద మిత్రులకు, వలేటివారిపాలెం గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలను తెలిపారు.

## బాధితుడు మహర్షికి రజక సంఘ నేతల పరామర్శ

### బొట్లగూడూరు ఘటనకు ఖండన

### దోషులను కఠినంగా శిక్షించాలి

### - కందుకూరు, కనిగిరి రజక సంఘం నేతలు

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,**పామూరు మండలంలోని బోట్లగూడూరు గ్రామంలో చీమలదిన్నే మహర్షి అనే రజకుడుపై జరిగిన అమానుష సంఘటనను కందుకూరు, కనిగిరి రజక సంఘ నేతలు తీవ్రంగా శుక్రవారం ఖండించారు. బాధితుడు స్వగ్రామమైన పి సి పల్లె మండలం గుంటుపల్లి వెళ్ళి మహర్షినీ పరామర్శించారు. ఈ సందర్భంగా కందుకూరు నాయకుడు బీమవరపు బుచ్చయ్య మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఆటో నడుపుకుంటూ జరిగిన చిన్న పొరపాటుకు చట్టాన్ని చేతిలోకి తీసుకొని బొట్లగూడూరు,నడిబొడ్డున బట్టలు ఊడదీసి,,, కరెంటు స్తంభానికి కట్టివేసిన కుల దురహంకారులు,, సమాజ కంఠకులు, బలిసి కొట్టుకుంటున్న మూర్ఖపు పెత్తందారులను కఠినంగా శిక్షించాలని ఆ సంఘం నాయకులు భీమవరం బుచ్చయ్యతో పాటు పలువురు పేర్కొన్నారు. దుండగులు అహాన్ని చూపించుకుంటూ పొరపాటు అని కూడా గ్రహించకుండా కులం పేరుతో దూషిస్తూ అమానుషంగా కాళ్లతో,కర్రలతో, చెప్పులతో,మందు సీసాలతో కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు,చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న దోషలను వెంటనే అరెస్టు చేయాలని, బాధితుకి బాధితునికి న్యాయం చేయాలని కందుకూరు రజక సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘాల నేతలు కళ్ళగుంట మోహన్ రావు, కోవూరు మాలకొండయ్య, యలమందయ్యా, చిట్యాల శ్రీనివాసరావు, కె రమణయ్య,కొచ్చర్ల మాలకొండయ్య, అర్ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు చీమలదిన్ని మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# పశుభీమాను చేసుకోవాలి డిడి డాక్టర్ జి. శ్రీధర రావు



**వలేటి పాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని శామీరపాలెం, పోలినేని చెరువు గ్రామములో పశు ఆరోగ్య శిబిరం శుక్రవారంజరిగిశీది. శామీర పాలెంలో జరిగిన కార్యక్రమంను పశు సంవర్ధక శాఖ కందుకూరు ఉప సంచాలకులు డా జి. శ్రీధరరావు ప్రారంభించారు గొర్రెలు, మేకలు, దూడలు, పెద్ద పశువులకు నట్టల నివారణ మందులనుపంపిణీ చేశారు.పశుభీమా పథకం ద్వారా గేదలు, గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో వలేటి వారిపాలెం పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా ఇ. చెన్నకేశవులు పాల్గొని ఉపాధి హామీ పథకంవారి ఆర్థిక సహకారం తో హరిత గోపాలం పథకం ద్వారా ఒక ఎకరం వరకు కనుపుల గడ్డి సాగు చేసుకొంటే రెండు సంవత్సరాలకు 66 వేల రూపాయలు ఆధాయం వస్తుంది అని సూపర్ నెపియర్ పశు గ్రాసం సాగు వలన పాల దిగుబడి పెరుగుతుంది అని పూర్తి రాయితీ తో గడ్డి పెంచుకోవచ్చు అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో పోకూరు పశు వైద్యులు డా యస్. సుధాకర్. ఘట్టమనేని మాలాద్రి, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, మన్నం నరేష్ పశు వైద్య సహాయకులు చౌడయ్య, అశోక్, మోనిక, వెంకటరావు, దినేష్ మరియు సన్న జీవాల రైతులు, పశు పోషకులు పాల్గొన్నారు.


# వేగంగా కన్నా ప్రాణం మిన్న



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ డి. హిమ వంశీ చే రహదారి భద్రత గీతంను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత కు గురికావడం జరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రత గీతం ను రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి గీతాలావన చేయడం ఎంతో హర్షణీయమని తెలియచేశారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం వారు నిత్యం రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించుట జరుగుచున్నదనీ ఆన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇంకా రహదారి భద్రత పట్ల అవగాహన కలిగించడానికి రోడ్డు ప్రమాదాలు కొంతమేరకైన తగ్గించడానికి తనవంతు ప్రయత్నంగా రహదారి భద్రతపై స్వయంగా గీతాన్ని రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో ప్రజలకు అత్యంత చేరువవటానికి ఒక చిన్న ప్రయత్నంలో ఈ రహదారి భద్రత గీతాన్ని ఆవిష్కరించామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె అనూష మోటర్ వాహనాలను తనిఖీ అధికారి జె అనిల్ కుమార్ , సి.ఐ షేక్ అన్వర్ బాషా రవాణా శాఖ, ఆర్టీసీ, నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంభంలో రోడ్డు ప్రమాదం..





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** కంభం పట్టణంలోని స్థానిక వై.జంక్షన్ వద్ద ఈరోజు శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు - ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.ప్రమాదానికి గురైన కారు ముందు భాగం ధ్వంసం అయింది....

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





**పామూరు, జనవరి 23, క్రైం కౌంటర్** పామూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో తెలుగుదేశం ధ్రువతార తెలుగు యువత ఆశ కిరణం రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మినిస్టర్ నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కంబాలదిన్నె పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ సుంచు కొండయ్య , కంబాలదిన్నె పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య ,టిడిపి నాయకులు గోళ్ళ భాస్కరరావు, మండల పార్టీ కార్యదర్శి యాదాల చెన్నకేశవులు,మహిళా అధ్యక్షురాలు సురగోవిందమ్మ, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోలా కృష్ణమూర్తి, బూతు ఇన్చార్జులు ఏలూరి నరసింహారావు, మల్లెల శ్రీనివాసులు ,నరసింహారావు సనుమూరి వెంకటేశ్వర్లు, గోళ్ళ కొండయ్య, సుంచు మాల కొండయ్య మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు





**పామూరు, జనవరి 23, క్రైం కౌంటర్** పామూరు మండలంలోని లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు పేట. తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ప్రముఖ న్యాయవాది కొల్లూరు మల్లిఖార్జున నాయుడు పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పేట తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. అనంతరం కొల్లూరు మల్లిఖార్జున నాయుడు 10వ తరగతి స్టూడెంట్స్ కు 51 మందికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటాలను బహుకరించారు. 10 వ తరగతిలో ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 చొప్పున ఆర్థిక సహాయం చేసారు. విద్యార్థులందరికి వారే స్వీట్స్ తెచ్చి పంచారు. వారికి పాఠశాల తరుపున ధన్యవాదములు తెలియ జేసీ ఘనంగా సన్మానించాడమైనది.ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది సయ్యద్ ఖాజావలి , ఏవి సుబ్బరాజు, పి గాయత్రి. గాయత్రి,, షేక్ ఖాజాహుస్సేన్, పి శోభాకుమారి, జి జ్యోతి, షేక్ ఖాజామస్తాను పాల్గొన్నారు.

# హాస్పిటల్ అభివృద్ధికి సహకరించండి - ఎమ్మెల్యే ఇంటూరి పిలుపు






**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పేదలకు వైద్యపరంగా విశేష సేవలందిస్తున్న కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దాతల సహాయంతో ఆసుపత్రికి పలు రకాల వైద్య పరికరాలు, వస్తువులను ఆయన అందించారు. ఈసీజీ మిషన్, బీపీ మిషన్లు, నెబ్యులైజర్లు, బెడ్లు, స్టాండ్లు, ఇంకా 2.25 లక్షల విలువైన పలు వస్తువులను శుక్రవారం ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాలను అంద జేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు 50వేల రూపాయలు విరాళాన్ని అందించారు. విరాళాలు అందించిన దాతలు అందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కువ విరాళాలు ఇచ్చిన పట్టణ ప్రముఖులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు వెంకట నరసింహంలను సత్కరించారు. తనను కలవడానికి వచ్చేవారు తీసుకొస్తున్న శాలువాలు, పూలదండలు ఎవరికి ఉపయోగ పడవని, వాటి బదులుగా ఆసుపత్రి అభివృద్ధికి విరాళాలు, వస్తువులు అందిస్తే బాగుంటుందనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ ఇంద్రాణి , ఆర్ యం.ఓ డాక్టర్ వేంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రమాప్రీయ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, ముప్పల భూషయ్య, శిగా తిరుపాలు, మీనా కూమరీ గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, మురారిశెట్టి సుదీర్, ఏరియా హాస్పిటల్ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

# థాంక్యూ పవన్ అన్న అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23,** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.లోకేశ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు.ఇవాళ మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రా(ష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను అని పవన్ పేర్కొన్నారు.

# పొగాకులో అన్య పదార్థాలు పై రైతులకు శిక్షణ కార్యక్రయం



**"ఒంగోలుక్రైం కౌంటర్ ప్రతినిధి,** పొన్నలూ రు మండలంలోనిచౌటపాలెం" గ్రామంలో పొగాకు రైతులకు పొగాకులో ఆకు రెలుపులు, క్యూరింగ్, గ్రేడింగ్,గురించి అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పొగాకు బోర్డు అధికారులు కంపెనీల ప్రతినిధులు పొగాకు తోటలుపోగాకుక్యూరింగులును పరిశిలించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 26పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి వి. శివ కుమార్ ది గ్రేట్ మాట్లాడుతూ పూర్తిగా పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే తుంచి అల్లి బ్యారనల్లో అమర్చవలెను టార్పలిన్ పట్టలను వాడవలిసినదిగా తేలియబరచడమైనది. దీని వలన ఇతర అన్యపదార్థలు రాకుండా జాగ్రత్త పడవచ్చును .పచ్చి ఆకులను ఎండ తగలకుండా జాగ్రత్త పడవలెను.ఆకులు అల్లినప్పుడు ఎక్కువగా పండిన ఆకులు, పక్వానికి రాని ఆకు పచ్చని ఆకులు విడివిడిగా కర్రలకు అల్లుకోవాలి. పచ్చి ఆకులు నేల పై కాకుండా టార్పలిన పట్టలపై దించి అల్లుకోవాలి .పొగాకు క్యూరింగ్ లో తీసుకోవాలసిన మెులకువలు బ్యారన్ లో లీకేజీలు లేకుండాచూసుకోవాలి, పొగాకు గొట్టాలపై ఇనుప జాలి అమర్చడం (అగ్ని ప్రమాదం నిరూరించవచ్చు) బ్యారెన్ లో ఉష్ణోగ్రత తెలియజేసే క్యూరోమిటర్ అమర్చవలెను, ఎట్టి పరిస్థితులలోను బ్యారన్ పరిమితికి మంచి కర్రలు ఎక్కించకూడదు
లిపొగాకు క్యూరింగ్, గ్రేడింగ్ అప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలు, ,పొగాకులో ఇతర అన్యపదార్థాలు కలవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చౌటపాలెం గ్రామ రైతులకు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ టి సి ప్రతినిధి కె.విజయ్ ,జి. పి. ఐ. ప్రతినిధి గోపి ,పి.ఎస్.ఎస్. ప్రతినిధి రామాంజనేయులు పొగాకు బోర్డు సిబ్బందులు చౌటపాలెం రైతులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**
ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మార్కాపురం జడ్పీహెచ్ బాయ్స్ హై స్కూల్లో ఉన్నటువంటి నేతాజీ విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి సుభాష్ చంద్రబోస్ , దేశానికి చేసిన సేవలు గురించి కొన్ని ఆడారు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాలు గడగడలాడించి ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టడంలో ప్రధాన భూమిక పోషించినటువంటి సుభాష్ చంద్రబోస్ , ఆశయాలను నేటి యువత కొనసాగించాలని నేటి యువత జాతీయత దేశభక్తి భావం పెంపొందించుకొని వారి అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ సుబ్బారావు రామకృష్ణ నాగరాజు ప్రవీణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు...

# గిద్దలూరు లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవనం అరికట్టే దిశగా పోలీసుల స్పెషల్ డ్రైవ్

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** గిద్దలూరు పట్టణంలో... ఇన్?చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ సురేష్ శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గిద్దలూరు నుంచి నరవ వెళ్లే మార్గంలో ఉన్న వెంచర్ల పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవించి, ఖాళీ మద్యం సీసాలు, కవర్లు, ప్లాస్టిక్ చెత్తను అక్కడికక్కడే పడవేయడంతో అర్బన్ సీఐ సురేష్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో అక్కడ ఉన్న ఖాళీ మద్యం సీసాలు, మద్యం ప్యాకెట్ల కవర్లను పూర్తిగా తొలగించి శుభ్రపరిచారు. సేకరించిన ప్లాస్టిక్ కవర్లను అక్కడికక్కడే కాల్చివేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని స్పష్టంగా హెచ్చరించారు. కొందరు ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి సీసాలు, చెత్తను పడవేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, అలాగే ఇది అసాంఘిక కార్యక్రమాలకు దారితీసే ప్రమాదం ఉందని అన్నారు. మద్యం మత్తులో గొడవలు, హింసాత్మక ఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడం, రోడ్డు ప్రమాదాలు సంభవించడం వంటి దుష్పరిణామాలు కూడా మద్యం వల్లనే జరుగుతున్నాయని పేర్కొన్నారు.
భవిష్యత్తులో కూడా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే చట్టప్రకారం



కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్ హెచ్చరించారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి, పరిశుభ్రతను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇమాన్యుయల్, ఏఎస్ఐ జిలాని, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.....




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** వసంత పంచమి శుభ సందర్భంగా శ్రీ గాయత్రీ ఒలింపియాడ్ స్కూల్‌లో వైభవంగా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నర్సరీ తరగతిలో నూతనంగా చేరిన చిన్నారుల కోసం ''అక్షరాభ్యాసం'' కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ గాయత్రీ ఎడ్యుకేషనల్ ఇన్?స్టిట్యూషన్స్ చైర్మన్ సిహెచ్ రామకృష్ణ రావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించి, వారి విద్యాభ్యాసానికి శుభారంభం కలగాలని ఆకాంక్షించారు. శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ ఉషా చంద్రిక విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చిన్ననాటి విద్య ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి నూతనంగా చేరిన చిన్నారులు వారి తల్లిదండ్రులతో కలిసి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ అక్షరాభ్యాసం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# విజేతలకు నగదుబహుమతులు అందజేత .. ఏం ఎల్ ఏ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల ఖాళీ స్థలాన్ని ఆటల కోసం ఉపయోగించేలా ఏర్పాటు చేస్తానని కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏఎంసీ ఆవరణలో తెలుగు యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అంద జేశారు .టోర్నమెంట్ నిర్వహించిన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమాన నాయకుడు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు కూడా విదేశాల్లో ఉండి, రాష్ట్రం కోసం కష్టపడుతున్న లోకేష్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే లోకేష్ రాష్ట్ర అభివృద్ధి బాధ్యతలను నెత్తిన ఎత్తుకున్నారని, గొప్ప ఆలోచనలు, భవిష్యత్తు వైపు చూపు కలిగిన నాయకుడిగా ఎదిగారని ప్రశంసించారు. కందుకూరు పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన టీంకు 55,516 రూపాయలు, రెండవ టీంకు 35,116 రూపాయల నగదు బహుమతులను ఎమ్మెల్యే అందించారు. యువత ఆటలకు ప్రాధాన్యమిస్తే మానసిక శారీరిక ఉల్లాసం కలుగుతుందని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, జనసేన పట్టణ అధ్యక్షులు కల్లగుంట కళ్యాణ్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు పార్టీ నాయకులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ మున్న, షేక్ సలాం, ముచ్చు శ్రీను, మురారిశెట్టి సుదీర్, టోర్నమెంట్ నిర్వాహకులు రావి రాము, పి షౌకత్ అలీ, ఎస్ కొండయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రన్న ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపు లో పాల్గొన్న ఆకుపాటి





**పామూరు, జనవరి 23, క్రైం కౌంటర్** యువనేత నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కనిగిరి లోని అమరావతి నందు ఏర్పాటు చేసినటువంటి బ్లడ్ డొనేషన్ క్యాంపులో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్,వార్డ్ మెంబర్ నీరుకట్టు రసూల్ , టీడీపీ మండల కార్యదర్శి ఇండ్ల నరసింహా రావు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ ఉగ్ర చేతుల మీదుగా ప్రశంసా పత్రం లను అందుకున్నా

# రాయలసీమకు జలకళ: హంద్రీనీవా ప్రాజెక్టులో సరికొత్త రికార్డు..



**జనవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముప్పై ఏళ్ల రాయలసీమ కలలను సాకారం చేస్తూ హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా రికార్డు స్థాయిలో నీటిని విడుదల చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత 190 రోజుల్లోనే ఏకంగా 40 టీఎంసీల నీటిని సీమ గడ్డకు చేర్చి కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన చొరవ, పట్టుదల మరువలేనివని మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కొనియాడారు. నీటి విడుదలలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వేగంగా పనులు పూర్తి చేయడంపై వారు సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భారీ విజయం వెనుక ఇంజనీరింగ్ అద్భుతం దాగి ఉందని మంత్రులు వివరించారు. 2014-19 మధ్య కాలంలో కేవలం 6 పంపులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే ఆ సంఖ్యను 12 పంపుల గరిష్ట సామర్థ్యానికి పెంచడం విశేషం. పంపుల సామర్థ్యం రెట్టింపు కావడంతో నీటి ప్రవాహం గణనీయంగా పెరిగిందని, దీనివల్ల కరువు పీడిత ప్రాంతాలకు సకాలంలో సాగునీరు, తాగునీరు అందుతోందని వారు స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే అసాధ్యం అనుకున్న పనులను కూడా సుసాధ్యం చేయవచ్చని ఈ ప్రాజెక్టు నిరూపించిందని వారు పేర్కొన్నారు.సీమ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు సాధించిన ఫలితాలతో సంతృప్తి పడకుండా, లక్ష్యాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న మార్చి నెల నాటికి హంద్రీనీవా ద్వారా మొత్తం 50 టీఎంసీల నీటిని విడుదల చేయాలనే బృహత్తర లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తక్షణమే చర్యలు చేపట్టాలని, పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. దీనివల్ల వేసవి కాలంలో కూడా రాయలసీమలో నీటి ఎద్దడి లేకుండా చూడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.హంద్రీనీవా విస్తరణ పనుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ సీమ ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. గతంలో పెండింగ్?లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే కాకుండా, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని వినియోగంలోకి తేవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 40 టీఎంసీల నీటి విడుదల అనేది కేవలం ఆరంభం మాత్రమేనని, సీమను సస్యశ్యామలం చేసే వరకు విశ్రమించేది లేదని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

# గ్రీవెన్స్ అర్జీ పై సంయుక్త విచారణ



**పామూరు, జనవరి 23, క్రైం కౌంటర్** పామూరు మండలంలోని శ్రీ భుజంగేశ్వర దేవాలయానికి సంబంధించిన సర్వే నంబర్ 266/7 లోని 3.67 ఎకరాల భూమి తనదేనని ఓ వ్యక్తి గ్రీవెన్స్?లో అర్జీ ఇవ్వడంతో, స్పందించిన ఆర్డీఓ, తహసిల్దార్ సంయుక్తంగా విచారణ చేపట్టారు. ఈ విచారణకు హాజరైన దేవాలయ ఈవో గిరిరాజు నర్సింహబాబు, ఆ భూమి పూర్తిగా శ్రీ భుజంగేశ్వర దేవాలయానికే చెందినదని స్పష్టం చేశారు. ఇందుకు ఆధారంగా రెవెన్యూ ధ్రువీకరణ పత్రాలు, ఎఫ్?ఎల్?ఆర్, పాస్?బుక్, 1-బి, అడంగల్, 43 రిజిస్టర్ వంటి కీలకమైన అధికారిక రికార్డులను విచారణ అధికారుల ముందు సమర్పించారు.దేవాలయ భూములపై అనవసరంగా హక్కులు చెప్పే ప్రయత్నాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ విచారణకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన దొడ్డ సురేష్ రెడ్డి



**పామూరు/కనిగిరి, జనవరి 23, క్రైం కౌంటర్** నారా లోకేష్ 43వ జన్మదిన వేడుక సందర్భంగా కనిగిరి లోని అమరావతి గ్రౌండ్స్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి భారీగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు ప్రత్యేకంగా కనిగిరి నియోజకవర్గంతెలుగు యువతకు కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ సురేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కనీవిని ఎరుగని రీతిలో ఈ రక్తదాన శిబిరానికి తెలుగు మహిళలు, కనిగిరి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా దొడ్డ సురేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు

## ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణానికి భూపూజ.. ఎం ఎల్ ఏ ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**,మండలంలోని చుండిలో ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం నిర్మాణానికి శుక్రవారం భూపూజ చేశారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహ, మాజీ మాలకొండ ఆలయము ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ టిడిపి నాయకులు చెరువు పల్లి మాల్యాద్రి , కామినేని వీరయ్య, నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, కామినేని అనిల్, మేకల అశోక్ , ఆర్కే బీ అశీకపు నాయుడు, ముతకని రమణయ్య, చొప్పర, వెంకట్రావు, చొప్పర చిన్న బ్రహ్మయ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రన్న ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపు లో పాల్గొన్న .. నల్లబోతుల వెంకటేశ్వర్లు (ఇన్నిమెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు)



**పామూరు, జనవరి 23, క్రైం కౌంటర్** యువనేత నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి లోని అమరావతి గ్రౌండ్ నందు ఏర్పాటు చేసినటువంటి బ్లడ్ డొనేషన్ క్యాంపులో ఇన్నిమెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల నాగేంద్ర, అమ్ములూరి రవి, అమ్ములూరి ప్రవీణ్, ఓబులాపురం వినోద్ తదితరులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ ఉగ్ర చేతుల మీదుగా వీరికి ప్రశంసాపత్రం లను అందుకున్నారు.

## రక్త దానం చేయండి... ప్రాణదాతలు అవ్వండి...

అంచూరి వెంకట్ రెడ్డి (పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు)





**పామూరు, జనవరి 23, క్రైం కౌంటర్** యువనేత నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి లోని అమరావతి గ్రౌండ్ నందు ఏర్పాటు చేసినటువంటి బ్లడ్ డొనేషన్ క్యాంపులో పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. అనంతరం అంచూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని కోరారు.అనంతరం డాక్టర్ ఉగ్ర చేతుల మీదుగా వీరికి ప్రశంసాపత్రం లను అందుకున్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగిసిన ఎంపీ మిథున్ రెడ్డి విచారణ

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23,** ఏపీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019–2024 మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది.

## హత్య కేసులోనే ముద్దాయిను అరెస్టు చేసిన మార్కాపురం జిల్లా పోలీసులు



**ేక్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**రం జరిగిన తేది : ది 21.01.2026 వ తేది రాత్రి 19.00 గంటల సమయంలో అంకాలమ్మ గుడి సమీపంలో పెద్దారవీడు- బద్వీడు చెర్లోపల్లి గ్రామాల మధ్యలో

ముద్దాయిలు: 1.అడపాల ఝాన్సీ భర్త లాల శ్రీను, 31 సంవత్సరాలు, మెట్టబజార్ ,అయ్యప్ప స్వామి గుడి దగ్గర, దోర్నాల గ్రామం మండలం, మార్కాపురం జిల్లా.

2. సానే అశోక్ కుమార్ తండ్రి తిరుమల కొండ, 28 సంవత్సరాలు, మెట్ట బజార్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర, దోర్నాల గ్రామం మండలం, మార్కాపురం జిల్లా

మృతుడు: అడపాల లాల శ్రీను తండ్రి కొండయ్య, 38 సంవత్సరాలు, మెట్ట బజార్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర, దోర్నాల గ్రామం మండలం,

వివరాలు: పెద్దరావీడుూూ క్రైమ్ నెంబర్ 06/2026 ఖ/o 103 (1), తీ/ష 3(5) దీచీూ కేసులో మృతుడైన అడపాల లాల శ్రీను మరియు ఈ కేసులోని ముద్దాయి అడపాల ఝాన్సీలు భార్యాభర్తలు వీళ్లు దోర్నాల గ్రామంలో శ్రీశైలం వెళ్లే రూట్లో అయ్యప్ప స్వామి గుడి దగ్గర గత 4 సంవత్సరాల నుండి టీ మరియు కూల్ డ్రింక్ షాపు నిర్వహిస్తూ ఉన్నారు. మృతుడు లాలా శ్రీను చెడు వ్యసనాలకు బానిసై పేకాట ఆడటం, ఇతరుల చేత ఆడించటం చేస్తూ ఉండేవాడు,అతను ఆర్థికంగా బలహీనపడటం తన భార్య ఝాన్సీ మరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుని ఉన్నదని అనుమానంతో దానికి ఆమె తమ్ముడు సానే అశోక్ కుమార్ సహకరిస్తున్నాడనే విషయంపై భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉన్నవి. అయితే గత నవంబర్ నెలలో మృతుడు అడపాల లాల శ్రీను గంజాయి అమ్ముతుండగా దోర్నాల పోలీసు వారు పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. ఆ కేసులో మృతుడు రిమాండ్ ఖైదీగా ఒంగోలు జైల్లో ఉంటుండగా అతని భార్య ఝాన్సీ అక్రమ సంబంధానికి అడ్డు లేకుండా పోయింది, అయితే మృతుడు జైల్లో నుండి అతని భార్య ఝాన్సీతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నావు, నేను లేకపోతే అడ్డు ఆపు లేకుండా ఉంది, అందుకే నువ్వు నన్ను బెయిల్ మీద బయటకు తీసుకొని రావటం లేదని, నువ్వు బెయిల్ పెట్టకపోయిన నేను ప్రభుత్వం వారు ఇచ్చే ఫ్రీ బెయిల్ మీద అయినా బయటకు వచ్చి నిన్ను నీ తమ్ముడుని అంతు చూస్తానని అని మాట్లాడటం జరిగేది. ఈ విధంగా మృతుడు అతని భార్య ఝాన్సీ మరియు ఆమె తమ్ముడు అశోక్ కుమార్ లను బెదిరిస్తూ ఉండటంతో తన అక్రమ సంబంధానికి అడ్డువస్తాడని తనకు అతని వల్ల ప్రాణహాని ఉన్నదని ఎలాగైనా తన భర్తని చంపేయాలని తన తమ్ముడు అశోక్ కుమార్ ఆమె కలిసి మరికొంతమందితో పథకం రచించి మృతుడికి బెయిలు పెట్టించి తేదీ 21.01.2026 న బెయిల్ మీద ఒంగోలు జైలు నుండి తీసుకుని వస్తూ వారు ముందుగా పన్నిన పథకం ప్రకారం పెద్దారవీడు దాటి నా తరువాత బద్వీడు చెర్లోపల్లి గ్రామానికి మధ్య అంకాలమ్మ దేవస్థానం సమీపానికి వచ్చేసరికి మూత్ర విసర్జనకని వారు ప్రయాణిస్తున్న కారును ఆపి అందులో నుండి మృతుడు క్రిందకు దిగగా పథకం ప్రకారం అతని కళ్ళల్లో కారంకోట్టి వారితోపాటు తెచ్చుకున్న కత్తులతో విచక్షణారహితంగా గాయపరిచి మృతుడు పడిపోగా అతని తలపై బండరాయితో కొట్టి చంపి వేసి, అతని భార్య ఝాన్సీ మరియు బావమరిది అశోక్ కుమార్ లు మిగిలిన ముద్దాయిలను అక్కడ నుంచి పంపివేసి తన భర్త యొక్క హింసలు భరించలేక తను తన తమ్ముడు కలిసి తన భర్తను చంపివేసినట్లు పోలీస్ డైల్ 112 కు ఫోన్ చేసి చెప్పడం జరిగింది.

నేరము జరిగిన వెంటనే మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీయస్ , ఈ కేసును దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు డి ఎస్పీ ఖ. నాగరాజు , సూచనలను పాటిస్తూ త్రిపురాంతకం జ× +. అస్సాన్ కేసును దర్యాప్తు చేపట్టి, ఈ కేసు దర్యాప్తులో మృతుని భార్య అడపాల ఝాన్సీ మరియు ఆమె తమ్ముడు సానే అశోక్ కుమార్ మరికొంతమందితో కలిసి లాల శ్రీను ను హత్యా చేసినట్టు నేరం రుజువు కావడంతో, నిన్న అనగా ది 22.01.2026 వ తేదిన రాత్రి 8 గంటల సమయంలో మృతుని భార్య అడపాల ఝాన్సీ మరియు ఆమె తమ్ముడు సానే అశోక్ కుమార్ లను ముద్దాయిలను అరెస్ట్ చేయడమైనది. ఈ రోజు రిమాండ్ నిమిత్తం మార్కాపురంూజీఖీజవీ కోర్ట్ నందు హాజరుపరచగలము. మిగిలిన ముద్దాయిలను కూడా తొందరలో అరెస్ట్ చేసి కేసు దర్యాప్తును త్వరితగతిన ముగించిగలము. ఈ కేసును చేధించిన త్రిపురాంతకం జ.× +. అస్సాన్, పెద్దారవీడు ూ× వి. సాంబ శివయ్య మరియు వారికీ దర్యాప్తులో సహకరించిన సిబ్బందిని మార్కాపురం డిఎస్పీ , అభినందించినారు....

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com